క్రీడల్లోనూ రాణించాలి

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 4: క్రీడలతో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. షాద్‌నగర్ మినీ స్టేడియంలో బీఆర్ఎస్ నాయకుడు అశోక్‌యాదవ్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, నాయకులు శ్రీనివాస్, ఎజాజ్, సుధీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. షాద్‌నగర్ పట్టణంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ పోటీల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి బోలింగ్ వేయగా, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్, జెడ్పీ వైస్ చైర్మన్ ఈటె గణేష్, కౌన్సిలర్ నర్సింహ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సుధీర్, భిక్షపతి, ఎండీ ఎజాజ్‌అడ్డు, టోర్నీ నిర్వాహకులు అశోక్ యాదవ్, మున్నా, రవి తేజ, కబీర్, మత్తీన్, రాఘవేందర్‌ముదిరాజ్, గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు చేవెళ్లకు మంత్రులు రాక

చేవెళ్లటౌన్, అక్టోబర్ 4: అంతర్జాతీయ టీచర్ల దినోత్సవం సందర్భంగా నేడు చేవెళ్లలో నిర్వహించే ఆత్మీయ సన్మాన సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర్ రాజ నర్సింహ, చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఆకునూరి మురళి, ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, మల్‌రెడ్డి, రంగారెడ్డి, ప్రకాశ్ గౌడ్, మనోహర్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, వసంతం, నాయకులు నరేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, అక్టోబర్ 4: గ్రామీణ ప్రాంతంలోని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోన్లి మెథడిస్ట్ జిల్లా యూత్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జిల్లా మెథడిస్ట్ డీఎస్ విజయరావు అధ్యక్షతన నాలుగు రోజులుగా క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఇండోర్ గేమ్స్‌తో పాటు అవుట్ డోర్ గేమ్స్ కొనసాగుతున్నాయి. మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా చర్చి ఆధీనంలోని 29 మెథడిస్ట్ చర్చీలకు సంబంధించిన యువకులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. చెస్‌లో సురంగల్ మెథడిస్ట్ చర్చి తరపున బేగరి వినోద్‌కుమార్, చిలుకూరు మెథడిస్ట్ చర్చి తరపున సునీల్‌కుమార్ ఫైనల్ పోటీల్లో తలపడగా వినోద్‌కుమార్ విజయం సాధించాడు. శుక్రవారం జిల్లా మెథడిస్ట్ పరిధిలోని వచ్చే 29 చర్చిలకు సంబంధించిన పాస్టర్లు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించగా పాస్టర్ల టీం విజయం సాధించింది. క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ప్రేమ్‌కుమార్, చిన్న, శ్రీధర్, భాస్కర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

చేవెళ్లటౌన్ : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేల కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 221 మందికి సీఎం సహాయనిధి చెక్కులు, 33మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన 221 మందికి రూ.95,30,500 సీఎం సహాయ నిధి చెక్కులు, 33 మందికి రూ.33,528 కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల జెడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజ ఆగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్‌యాదవ్, నాయకులు రాములు, లబ్ధిదారులు ఉన్నారు.

చెట్టు నరికినందుకు జరిమానా

నజీబ్‌నగర్‌లోని రెడ్ క్రాస్ సొసైటీలో చెట్లు నరికిన మొద్దులను లారీలో నింపిన దృశ్యం

మొయినాబాద్, అక్టోబర్ 4 : అనుమతులు లేకుండా చెట్టు నరికినందుకు అటవీ శాఖ అధికారులు రూ.5 వేలు జరిమానా విధించారు. మండల పరిధిలోని కాశీంబౌలి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన నజీబ్‌నగర్ గ్రామంలో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీలో ఏండ్ల క్రితం నాటిన వేప చెట్టు వృక్షంలా మారింది. అయితే ఇతర మొక్కలతో పాటు పెద్దగా ఉన్న వేప చెట్టును అనుమతులు లేకుండా సొసైటీ సభ్యులు చెట్లను నరికించారు. ఈ విషయాన్ని నజీబ్‌నగర్ గ్రామస్తులు ఫారెస్టు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. అటవీ శాఖ అధికారులు రెడ్ క్రాస్ సొసైటీకి చేరుకుని చెట్లు కొట్టిన తరువాత కట్టెలు నింపిన లారీని అదుపులోనికి తీసుకున్నారు. చెట్టును నరికిన వ్యక్తిని గుర్తించి అతడికి అటవీ శాఖ అధికారులు రూ.5 వేలు జరిమానా విధించారు. అనుమతులు లేకుండా చెట్లు నరికితే అటవీ శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌వో లక్ష్మణ్ హెచ్చరించారు.



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తండాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గొల్లకుంట, జీడిగడ్డ తండాలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 4: నియోజకవర్గంలోని ప్రతి తండాను అభివృద్ధి పరచడమే లక్ష్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామపంచాయతీలోని గొల్లకుంట, జీడిగడ్డ తండాలో శుక్రవారం బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొల్లకుంట తండా బీటీ రోడ్డు పనులకు రూ.75లక్షలు, జిడిగడ్డ తండా బీటీరోడ్డు పనులకు రూ.కోటి ఇరవై లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, తండాలకు సైతం రవాణా వ్యవస్థను కల్పించడంతో పాటు తండాల్లో మౌలిక వసతులను సమకూర్చనున్నట్లు తెలిపారు. తండాల్లో సమస్యలను పరిష్కరించి ప్రతి తండాను పట్టణాల మాదిరిగా రూపురేఖలు మార్చనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శ్రీనూనాయక్, నాయకులు బాలరాజు, శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్య, తిరుపతిరెడ్డి, నరిసింహారెడ్డి, రాజు, జంగయ్య, గణేశ్ గౌడ్, తిరుపతియాదవ్, వెంకటేశ్‌గౌడ్, నర్సింహులు, తండావాసులు పాల్గొన్నారు.

తండాలకు మెరుగైన రవాణా

షాద్‌నగర్ : గిరిజన తండాలకు మెరుగైన రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండలం బలిజరాళ్ల తండాలో బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. పట్టణాలకు దీటుగా తండాలను అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. రూ. 65 లక్షల వ్యయంతో వేములనర్వ గ్రామం నుంచి బలిజరాళ్ల తండా వరకు బీటీ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, మండల నాయకులు, తండా గిరిజనులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 4 : మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పసుల శ్రీహరి, జినుకుట్ల నర్సింహ, గడ్డం చెన్నయ్యలను శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వారి ఇంటివద్ద పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చంటి, రాంరెడ్డి, శేఖర్‌గౌడ్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

ఎఫ్‌డీసీ సర్వేను

పకడ్బందీగా నిర్వహించాలి

కొత్తూరు, అక్టోబర్ 4: ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కొత్తూరు ఆర్డీవో వెంకటమాధవరావు అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను షాద్‌నగర్ ఆర్డీవో వెంకటమాధవరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్‌డీసీ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరుగొద్దని ఆయన సూచించారు. అలాగే సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా స్థానికులు, స్థానికేతరులను గుర్తించేందుకు ప్రభుత్వం గైడ్‌లైన్స్ పాటించాలన్నారు. అలాగే ఫ్యామిలీ పెద్దగా స్త్రీని గుర్తించాలని చెప్పారు. ఈ సర్వేలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుట్లలో ఇంద్రారెడ్డి జయంతి

మంచాల, అక్టోబర్ 4: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మాజీ మంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగరవిష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్, జంగయ్య, భాషా, రమేశ్, చంద్రయ్య, సురేశ్, ఎల్లేశ్, రాజుగౌడ్, జంగారెడ్డి, శావ, శ్రీకాంత్, యాదగిరి, మహేశ్ పాల్గొన్నారు.

కల్తీ కల్లు తయారీ కేంద్రంపై

పోలీసుల దాడి

కడ్తాల్, అక్టోబర్ 4: మండల పరిధిలోని చరికొండ గ్రామంలో కల్లీ కల్లు తయారీ కేంద్రంపై ఎస్ఓటీ, కడ్తాల్ పోలీసులు దాడులు నిర్వహించారు. దీనికి సంబంధించి కడ్తాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన పాలకుర్తి రాఘవేందర్ కల్లీ కల్లు తయారు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం పోలీసులు దాడులు నిర్వహించారు. దాడి సమయంలో కల్లీ కల్లు నింపిన నాలుగు ప్లాస్టిక్ డ్రమ్ములు, బొలేరో వాహనంలో ఎక్కించి ఉన్నాయని పోలీసులు తెలిపారు. రాఘవేందర్ సొంతంగా చెట్టు కల్లు కొంత మేరకు సేకరించడంతోపాటు, దానిలో అమోనియం బై కార్బోనేట్ పౌడర్, సిట్రిక్ యాసిడ్ కలిపి అధిక లాభాల కోసం హైద్రాబాద్‌కు పంపుతున్నట్లు తెలిపారు. దాడుల్లో 900 లీటర్ల కల్లీ కల్లు, రెండు కిలోల అమోనియం బై కార్బోనేట్ పౌడర్, ఖాళీ సిట్రిక్ యాసిడ్ సంచి, బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రేమయ్య సేవలు మరవలేనివి

కడ్తాల్, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని ప్రముఖ ధ్యాన కేంద్రం మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యుడు ప్రేమయ్య గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, శుక్రవారం ఆయన స్వగ్రామంలో ప్రేమయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మహేశ్వర మహా పిరమిడ్‌కు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు భీమన్ తదితరులు ఉన్నారు.

యాచారం: పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న శ్రీను

దుస్తుల పంపిణీ

యాచారం, అక్టోబర్4: మండలంలోని మాల్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 33మంది సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దసరా పండుగ సందర్భంగా తన సొంత ఖర్చులతో దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు మరువలేనివన్నారు. సిబ్బందికి ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నివేళలా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, గాలయ్య, మురళి, భాస్కర్, పాండు, బాలకృష్ణ, రాజు, రవి పాల్గొన్నారు.

మంచాల: నోములలో పంచాయతీ సిబ్బందికి దుస్తులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రవి

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

మంచాల : మండల పరిధిలోని నోముల పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి శుక్రవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దండేటికార్ రవి సిబ్బందికి నూతన బట్టలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీ జయానందం, బీఆర్ఎస్ నాయకులు చక్రపాణి, వీరేశంముదిరాజ్, హనుమంత్, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శివలాల్, రామకృష్ణారెడ్డి, జంగయ్య, తిరుమల్‌రెడ్డి, నాగరాజు, మంగళవారం శంకర్, మహేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు కిషన్

ప్రజా సమస్యలపై పోరాడుతాం

తుర్కయాంజాల్, అక్టోబర్ 4 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కిషన్ అన్నారు. శుక్రవారం రాజీవ్ గృహకల్ప సీపీఎం శాఖ మహాసభను తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని రాజీవ్ గృహకల్ప వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిషన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతరేక విధానాలతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై భవిష్యత్‌లో సీపీఎం పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సీపీఎం నూతన శాఖను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పల్లె కృష్ణ, కమిటీ సభ్యులుగా నాగయ్య, పిల్లి వెంకటేశ్, శ్రీను, శిప్రసాద్, భాస్కర్, నరహరి, సైదులు, సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు సత్యనారాయణ, ప్రకాశ్‌కారత్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన

ఏడీఏ ఆదిలక్ష్మి

ఇటీవల ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన ఏడీఏ ఆదిలక్ష్మి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

- ఆమనగల్లు, అక్టోబర్ 4

మోటార్ పంపుసెట్లపై శిక్షణ

ఆమనగల్లు, అక్టోబర్ 4: ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు సంబంధించిన గ్రామ మంచినీటి సహాయకులకు రాంనూతల రైతు వేదిక భవనంలో రెండవ రోజు మోటార్ పంపుసెట్ల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఇచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిబట్ల అభివృద్ధికి కృషి

ఆదిబట్ల, అక్టోబర్ 4: ఆదిబట్ల అభివృద్ధికి కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.35 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.15 లక్షలతో 2వ వార్డులో సీసీ రోడ్డు, రూ.9లక్షలతో 4వ వార్డులో సీసీ రోడ్డు, రూ.6లక్షలతో 6వ వార్డులో సీసీ రోడ్డు, 11వ వార్డులో రూ.3లక్షలతో వాటర్ పైప్‌లైన్ పనులను చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మౌనిక, కృష్ణంరాజు, జంగయ్య, రాములు, వసంత, వివిధ శాఖల అధికారులు వెంకన్న, ఏఈ వీరాంజనేయులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తదితరులు..

గొర్రె కాపరులపై దాడి

కర్రలతో విచక్షణ రహితంగా కొట్టిన ఇద్దరు వ్యక్తులు
ముగ్గురికి తీవ్రగాయాలు
దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులు
పీఎస్‌లో కేసు నమోదు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 4 : గొర్రె కాపరులపై ఇద్దరు వ్యక్తులు కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. అయ్యా.. మమ్మల్ని వదిలేయాలని కాళ్లవేళ్లా పడ్డా కనికరించలేదు.. పైగా అదే కర్రలతో గొర్రెలపైనా దాడి చేసి గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లాకు చెందిన గొల్ల చంద్రప్ప, మరో ముగ్గురు గొర్రె కాపరులు తమకు చెందిన 200పైగా గొర్రెలను మేపుకుంటూ గురువారం చేవెళ్ల మండలం పామెన గ్రామ పరిధిలోకి వచ్చారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ రైతు పొలం మేపుతుండగా.. అదే గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి, చేవెళ్ల గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి కర్రలతో వారిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. అయ్యా.. తాము రైతును అడిగే మేపుతున్నామని.. వెళ్లిపోతామని కాళ్లవేళ్లా పడ్డా వినలేదు. అంతేకాదు వీరి గొర్రెల పైనా దాడి చేసి గాయపడిచారు. గమనించిన స్థానికులు వెంటనే చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శుక్రవారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు. కాగా, ఇదే వ్యక్తులు గతంలోనూ గొర్రె కాపరులను కొట్టారని, పదిరోజుల కింద అదే గ్రామానికి చెందిన కొంత మంది కాపరులపై దాడి చేసి పారిపోయారని గ్రామస్తులు తెలిపారు.

ఆమనగల్లు సీపీఎం శాఖ

కార్యదర్శిగా శివశంకర్

ఆమనగల్లు, అక్టోబర్ 4: మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఆమనగల్లు మహాసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య హాజరయ్యారు. అనంతరం ఆమనగల్లు సీపీఎం శాఖ కార్యదర్శిగా పిప్పళ్ల శివశంకర్, కమిటీ సభ్యులుగా మల్లేష్, నర్సింహ, హంసమ్మ, నర్సింహ, అమ్మన్న, యాదయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం సీపీఎం ఏరియా కన్వీనర్ వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు విడనాడాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు కుర్మయ్య, సీపీఎం సభ్యులు పాల్గొన్నారు.

కాళోజీ మెడికల్ యూనివర్సిటీలో

కార్మికుడి కూతురుకి ఎంబీబీఎస్ సీట్

హిందు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 4: చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్మికుడు చేవెళ్ల గ్రామానికి కందాడ సాయన్న కూతురు హిందు నీట్‌లో వరంగల్‌లోని కాళోజీ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించింది. 720 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. యూనివర్సిటీలో ఎంబీబీఎస్ అడ్మిషన్ పొందింది.

చేయూత..

వరంగల్‌లోని కాళోజీ మెడికల్ యూనివర్సిటీ ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కందాడ సాయన్న కుమార్తె హిందు చదువు కోసం చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తనయుడు, బీజేపీ యువ నాయకుడు మల్గారి వైభవ్‌రెడ్డి తన ఉదారతనను చాటుకున్నాడు. రూ.లక్ష ఆర్థిక సాయం అందజేయనున్నట్లు వైభవ్ తెలిపారు.

ఆమనగల్లు మార్కెండేయ దేవాలయంలో గాయత్రిదేవి అవతారంలో అమ్మవారు

భక్తిశ్రద్ధలతో పూజలు

రెండోరోజు వివిధ రూపాల్లో దుర్గామాత దర్శనం

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట భవానీ మాత ఆలయంలో బాలత్రిపురాసుందరీదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

షాద్‌నగర్‌లోని దేవాలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



షాద్‌నగర్ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

యాచారంలో.. గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన జ్ఞాన సరస్వతి అమ్మవారు

ఆమనగల్లు : వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ధనలక్ష్మీ అవతారంలో ..



కడ్తాల్ : మైసిగండి ఆలయంలో బాలత్రిపురాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు